# ఇ-కోర్ట్స్ సేవలు

# చరవాణి అనువర్తనం




GET IT ON Google Play

Download on the App Store

జారీ చేసినవారు:

ఇ-కమిటీ,

భారత సర్వోత్తమ న్యాయస్థానము

# ఇ-కోర్ట్స్ సేవల

# చరవాణి అనువర్తనం




జారీ చేసినవారు:

ఇ-కమిటీ,

భారత సర్వోన్నత న్యాయస్థానము

# ఇ-కోర్ట్స్ సర్వీసెస్ - చరవాణి అప్లికేషన్

**జారీ చేసినవారు:**

**ఇ-కమిటీ, భారత అత్యున్నత న్యాయస్థానం.**


**రచన**:

శ్రీమతి ఆర్. అరుళ్ మొళి సెల్వి, యం.ఎల్.,

సభ్యురాలు (మానవ వనరులు),

ఈ-కమిటీ, భారత అత్యున్నత న్యాయస్థానం.

**అనువాద పర్యవేక్షణ:**

శ్రీ డి. రమాకాంత్, రిజిస్ట్రార్ (ఐ.టి.)-మరియు-సెంట్రల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్,

తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం.

**తెలుగు అనువాదం:**

శ్రీ గులాం యజ్దాని, కోర్ట్ మేనేజర్, తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం.



**మొదటి ముద్రణ:**

మార్చి, 2021.


**గమనిక:**

ఇక్కడ పొందుపర్చబడ్డ సమాచారం కేవలం అధ్యయనం మరియు శిక్షణ కొరకు మాత్రమే. దీనిలో వివరించబడిన విషయాలు అధికారిక మరియు న్యాయ సంబంధిత రెఫెరెన్సుల కోసం కాదు.

DR JUSTICE D Y CHANDRACHUD

Judge, Supreme Court of India

**Foreword**

The e-Committee of the Supreme Court has been at the forefront of introducing digital reforms in the field of law. In the past one year, the pandemic has also pushed advocates, judges and litigants to adopt high tech solutions due to the closure of offices and courts in light of lockdowns and public health concerns. Working remotely, virtual courts, digital workplaces and electronic case management have become integral to how the legal profession is practiced and conducted. This has given us a rare opportunity to embrace technology not just as an interim measure but to transform our legal system to make it more efficient, inclusive, accessible and environmentally sustainable. The e-Courts Services Mobile Application is a step in this direction.

The e-Courts Services Mobile Application is a one stop electronic case management tool (ECMT) for advocates and litigants for cases filed in the District Courts and High Courts. It provides complete case history from filing till disposal including date wise case diary. It allows users to access orders/judgments, cause list, transfer details of the case and interim application status. A unique feature of the application is that an advocate can maintain a digital diary of all cases under "My Cases" tab.

All these facilities are available free of cost. The usage of the application will not only reduce the footfall at the court complexes but will also save time and effort for judges, court staff and other stakeholders. It will also ensure that geographical

DR JUSTICE D Y CHANDRACHUD
Judge, Supreme Court of India

constraints do not hinder access to relevant case information. We have also attempted to make the application accessible to persons with disabilities.

The ECMT tools have been discussed in detail in the manual with screenshots. Keeping in mind the linguistic and cultural diversity of India, the manual has been translated in 11 regional languages.

The improvement in technological capacities must be accompanied by a change in culture and mindset. I am happy to note that many advocates and litigants have already embraced the services offered through this mobile application with more than 57 lakh downloads so far. The application will pave the way for optimizing our legal system in an ever-evolving digital world.

**[Dr Justice D Y Chandrachud]**

बरुण मित्रा, भा.प्र.से.
BARUN MITRA, IAS

सचिव
न्याय विभाग
विधि और न्याय मंत्रालय
भारत सरकार
SECRETARY
DEPARTMENT OF JUSTICE
MINISTRY OF LAW & JUSTICE
GOVERNMENT OF INDIA

# FOREWORD

As the legal world is gradually turning digital globally, the process of ICT enablement of the judicial landscape in India has concurrently made significant strides. As an integral part of this multi-dimensional initiative, the eCourts Services Mobile App has been widely hailed as an effective Electronic Case Management Tool (ECMT). Its popularity is manifested in the growing number of downloads by lawyers, having already crossed the 57 lakh figure.

Robust Case Management and sound supporting systems are at the core of any well-functioning legal architecture. ECMT tool, enables a lawyer to efficiently manage case information, document assembly, calendaring, time-tracking of case status, accessing judicial decisions, compliance requirements etc. To cap it, ECMT is of immense convenience being available 24 x 7 with no geographical boundaries and easy access on no-cost basis. The eCourts Services Mobile App with its digital diary features has thus evolved into a must-have tool for lawyers to promotetheir professional efficiency.

Publication of this Manual on eCourts Services Mobile App is yet another laudable step by the eCommittee of the Supreme Court to create large scale awareness of this ECMT and in bringing its benefits to the doorstep of the lawyers' community. The manual is also available in Hindi and several other regional languages like Punjabi, Tamil, Gujarati, Odia and Nepali thus enhancing its outreach. I am confident that this Manual will be of great utility for the legal fraternity.

**25th February, 2021**
**New Delhi**

**(Barun Mitra)**

# విషయ సూచిక


1. "ఇ-కోర్ట్స్ సర్వీసెస్" చరవాణి అప్లికేషన్ ని ఇన్స్టాల్ చేసుకోవడం ఎలా:....................6

1.1. ఇ-కోర్ట్స్ వెబ్ సైట్ https://ecommitteesci.gov.in & https://ecourts.gov.in నుంచి డౌన్ లోడ్ చేసుకోవడం .................... 7

1.2. గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవడం.................... 8

1.3. ఆపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవడం .................... 8

2. ఇ-కోర్ట్స్ యాప్ ని సన్నద్ధ పరచుట: ....................8

(a) రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము.................... 8

(b) జిల్లా న్యాయస్థానం .................... 8

(c) రెండూ.................... 8

3. ఇ-కోర్ట్స్ చరవాణి అప్లికేషన్ ఆరు భారతీయ భాషలలో (త్వరలో) : .................... 9

- హిందీ.................... 9
- కన్నడ .................... 9
- మరాఠీ .................... 9
- గుజరాతీ .................... 9
- తమిళం .................... 9
- తెలుగు .................... 9

4. ఇ-కోర్ట్స్ చరవాణి అప్లికేషన్ లో తప్పనిసరిగా తెలుసుకోవలసిన ఐకాన్లు:.................... 10

4.1. స్వాగత పేజీ.................... 10

ఇ-కోర్ట్స్ చరవాణి అప్లికేషన్ యొక్క స్వాగత పేజీ. .................... 10

4.2. మెనూ లిస్ట్ ఐకాన్:.................... 10

4.3. జిల్లా న్యాయస్థానం / ఉన్నత న్యాయస్థానం కేసు వివరాలు: .................... 11

4.4. ప్రధాన మెనూ ఎంపికలు:.................... 11

4.5. CNR శోధన (CNR Search):.................... 11

4.6. కేసు స్థితి శోధన (Case Status Search):.................... 11

4.7. రోజువారీ వ్యాజ్య జాబితా (Cause List): .................... 11

4.8. మై కేసెస్ (My cases) : .................... 12

4.9. మై కేసెస్- తేది వారి / జిల్లా వారి (My cases Date wise/ District wise): .................... 12

4.10. కేలండర్ ఎంపిక (Calendar option):.................... 12

4.11. రిఫ్రెష్ బటన్ (Refresh button): .................... 12

4.12. మై కేసెస్ లో శోధన ఎంపిక (Search option under My cases): .................... 12

4.13. క్విక్ రెస్పాన్స్ కోడ్ (QR Code): .................... 12


4.14. స్కాన్ QR కోడ్ (Scan QR Code): .......... 13
4.5. IA వివరములు (IA details): .......... 13
4.16. బదిలీ వివరములు (Transfer details): .......... 13
4.17. దిగువ న్యాయస్థానం సమాచారం (Subordinate Court Information): .......... 13
4.18. కేసు చరిత్ర (Case History): .......... 14
5. ఇ-కోర్ట్స్ సర్వీసెస్ యాప్ ని ఉపయోగించి కేసు యొక్క సమగ్ర చరిత్రని పొందండి .......... 15
6. కేసు శోధన ఎంపిక (Search cases option): .......... 16
7. CNR సంఖ్యనుపయోగించి కేసుల శోధన: .......... 16
7.1. CNR సంఖ్య ఏమిటి: .......... 16
7.2. CNR సంఖ్య తెలుసుకోవడమెలా: .......... 17
7.3. ఇ-కోర్ట్స్ చరవాణి యాప్ ద్వారా CNR సంఖ్యని పొందడమెలా: .......... 17
7.4. CNR సంఖ్యని ఉపయోగించి కేసుని శోధించడమెలా .......... 18
8. వివిధ ఎంపికలని ఉపయోగించి కేసు స్థితిని శోధించండి .......... 20
8.1 కేసు సంఖ్య ని ఉపయోగించి కేసు స్థితిని తెలుసుకోవడం .......... 21
8.2 ఫైలింగ్ సంఖ్య ని ఉపయోగించి కేసు స్థితిని తెలుసుకోవడం: .......... 22
8.3 న్యాయవాది ఎంపికని ఉపయోగించి కేసు స్థితి ని తెలుసుకోవడం .......... 22
8.3.1 న్యాయవాది పేరుతో వెతకడం: .......... 23
8.3.2. బార్ కోడ్ ఉపయోగించి వెతకడం: .......... 23
8.3.3 తేదివారీ జాబితా (న్యాయవాదుల రోజువారీ వ్యాజ్య జాబితా) (Cause list) నుపయోగించి వెతకడం 24
8.4. కేసు రకముని (Case Type) ఉపయోగించి కేసు స్థితిని తెలుసుకోవడం: .......... 24
8.5 కక్షిదారుడి (Party) ఎంపిక ద్వారా కేసు స్థితిని చూసుకోవడం: .......... 25
8.6 FIR సంఖ్యనుపయోగించి వెతకడం : .......... 26
8.7 చట్ట వివరములని ఉపయోగించి వెతకడం : .......... 26
8.8 ప్రీ-ట్రయల్ దరఖాస్తు: .......... 26
8.9 కేవియట్: .......... 27
9. ఇ-కోర్ట్స్ యాప్ ద్వారా రోజువారీ వ్యాజ్య జాబితాని (Cause list ) పొందడం: .......... 27
10. My Cases ఎంపిక: .......... 29
10.1. My cases లో కేసుల్ని పొందుపర్చడమెలా: .......... 29
10.2. My cases నుంచి కేసుల్ని తీసివేయడమెలా: .......... 30
10.3.My cases లో అంతర్గత శోధన: .......... 30
10.4. రిఫ్రెష్ బటన్: .......... 30
10.5.My Cases – తేదీ వారీ / జిల్లా వారీ డిస్ ప్లే ఎంపిక: .......... 31
10.6. కేలెండరు: .......... 31

11. బ్యాకప్ సదుపాయం: ........................................................................32
11.1 ఎగుమతి సౌలభ్యం (Export option): ........................................................ 33
11.2. దిగుమతి సౌలభ్యం (Import option):...................................................... 34
12. క్విక్ రెస్పాన్స్ కోడ్ (QR Code) ని ఉపయోగించి కేసు స్థితిని తెలుసుకోవడం:..........................35
Step 1: మీ కేసుకి QR కోడ్ ని పొందటం: .................................................. 35
Step 2: QR కోడ్ ని ప్రింట్ తీసుకొని కేసు డాకెట్ మీద దానిని అతికించడం:..................... 35
Step 3: QR కోడ్ ని స్కాన్ చేయడం: ..........................................................35
13 అంతర్జాల సేవలు అందుబాటులో లేని ప్రదేశాలలో సంక్షిప్త సందేశాల (SMS) ద్వారా కేసు స్థితిని పొందుట: .........36
14. ఇ-కోర్ట్స్ స్వయంచాలిత ఈ-మెయిల్ సదుపాయం (Automated email services) ద్వారా కేసు స్థితిని తెలుసుకోవడం:..........................................................................37
14.1 సబ్ కోర్ట్, అవినాశి నుంచి స్వయంచాలిత ఈ-మెయిళ్లని పంపడం: ...............................37
15. ఇ-కోర్ట్స్ యాప్ ద్వారా India Code ని పొందటం: ............................................38
15.1. ఇండియా కోడ్ (India Code ) ద్వారా ఏదైనా చట్టాన్ని / శాసనాన్ని వెతకడం:........................38
16. న్యాయస్థాన ప్రాంగణముని భౌగోళిక పటములో గుర్తించడం (Court Complex Locator): ..........................39
17.ఇ-కోర్ట్స్ యాప్ నందు ఇ-ఫైలింగ్ (e-filing) లింక్:..............................................39
18. ఇ-కోర్ట్స్ యాప్ నందు ఇ-పే (e-Pay) లింక్:.....................................................40
19. ఇ-కోర్ట్స్ యాప్ నందు NJDG లింక్: ...........................................................40
20. సహాయం సదుపాయం (Help Option): ........................................................42

### గమనిక:

కొన్ని సాంకేతిక చర్యలు మరియు అంశాలకు తెలుగు పదాలు అందుబాటులో లేనందువలన కొన్ని, మరియు ఆంగ్లములోనే విస్తృతంగా వాడుకలో ఉన్నందువలన కొన్ని, పదాలను ఆంగ్ల భాషా పదాలుగానే ఉంచడం జరిగినది. వీటిలో కొన్ని సాంకేతిక అంశాలు కింద వివరించడం జరిగినది.

**రేడియో బటన్ (Radio button):** అందుబాటులో ఉన్న ఎంపికలలో ఒక దాన్ని మాత్రమే ఎంచుకొనే అవకాశాన్ని కల్పించే సదుపాయం.




**వెబ్ పోర్టల్ (Web Portal ):**

ఒక వెబ్ సైట్ నందు పొందుబర్చబడిన అంతర్జాల ఆధారిత అప్లికేషన్.

**డౌన్ లోడ్:**

అంతర్జాలములో అందుబాటులో ఉన్న అప్లికేషన్ ని కానీ, దస్తావేజులని కానీ, చిత్రాలని కానీ, స్థానికంగా మీ చరవాణి పరికరంలో కానీ, కంప్యూటర్ లో కానీ దిగుమతి చేసుకొనే ప్రక్రియ.

**ఇన్స్టాల్:**

అంతర్జాలం నుంచి దిగుమతి చేసున్న అప్లికేషన్ ని చరవాణి లో కానీ, కంప్యూటర్ లో కానీ మన వాడుకకు అనుగుణంగా సంస్థాపన చేసే ప్రక్రియ.

# ఈ-కోర్ట్స్ సర్వీసెస్ చరవాణి అప్లికేషన్

## (“eCourts Services” – Mobile App)

మీ వ్యాజ్యాల స్థితిగతుల్ని అరచేతిలోనే అన్ని వేళలా అందుబాటులో ఉంచుకోవాలని కలలు కన్నారా? ఈ-కోర్ట్స్ సర్వీసెస్ యాప్ తో మీ కల నెరవేరింది. ఇప్పుడు ఎవరైనా తమ కేసు స్థితిని, న్యాయస్థానం తీర్పులని, వ్యాజ్య జాబితాని (Cause list) న్యాయస్థానానికి వెళ్లకుండానే తమ చరవాణులని ఉపయోగించి తెలుసుకోవచ్చు. కక్షిదారులు, న్యాయవాదులు, న్యాయ సంస్థలు, పోలీస్, ప్రభుత్వ సంస్థలు మరియు సంస్థాగత కక్షిదారుల ప్రయోజనం కోసం ఈ-కమిటీ, సుప్రీమ్ కోర్ట్ అఫ్ ఇండియా "ఈ-కోర్ట్స్ సర్వీసెస్" అనే చరవాణి అప్లికేషన్ ని విడుదల చేసింది.

ఈ అప్లికేషన్ వినియోగదారులకి CNR సంఖ్య, కేసు నంబర్, ఫైలింగ్ సంఖ్య, కక్షిదారుల పేరు, FIR సంఖ్య, న్యాయవాదుల వివరాలు, చట్టాలు మరియు కేసు రకం మొ. వాటితో కేసు వివరాలని పొందే సౌలభ్యాన్ని కల్పిస్తుంది. కేసు చరిత్ర, రోజు వారి చర్యలు, వ్యాజ్య జాబితా, కేసు బదిలీ, తీర్పులు మొ. వాటిని ఈ అప్లికేషన్ ఉపయోగించి ఉచితముగా తెలుసుకోవచ్చు. చరవాణులపై ఇతర అప్లికేషన్లని డౌన్ లోడ్ చేసుకున్న విధముగానే ఆండ్రాయిడ్ ప్లే స్టోర్ ని ఉపయోగించి కానీ, ఐపాడ్ మరియు ఐఫోన్స్ లో నైతే యాప్ స్టోర్ ని ఉపయోగించి కానీ డౌన్ లోడ్ చేసుకోవచ్చు. ఈకమిటీ వారి వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచిన లింక్ ఉపయోగించి కూడా ఈ అప్లికేషన్ ని డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

కోర్టు సంభందిత అన్ని సేవలతో పాటు "My Cases" ఎంపిక నందు వ్యక్తీకరించిన సేవలు పొందే వీలు కల్పించడమైనది. కక్షిదారులు మరియు న్యాయవాదులు తమ తమ కేసుల వివరాలు పొందుపరచుకొని వాటి నవీకరణలు ఎప్పటికప్పుడు పొందే సాంకేతిక డైరీ గా ఈ అప్లికేషన్ ఉపయోగపడుతుంది. ఈ అప్లికేషన్, వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న వేర్వేరు న్యాయస్థానాల్లో వ్యాజ్యాలు దాఖలై ఉన్న కక్షిదారులు, న్యాయవాదులు, వివిధ సంస్థలు తమ వ్యక్తిగత/సంస్థాగత కేసుల వివరాలు పొందుపరిచి, వాటి నవీకరణలు పొందే వీలు కల్పిస్తున్నది. ఈ వ్యక్తీకరించిన సేవలతో ఇ-సర్వీసెస్ యాప్ అరచేతిలోనే కావలసిన సమాచారాన్ని అన్ని వేళలా అందుబాటులో ఉంచే డిజిటల్ డైరీ లాగా ఉపయోగ పడుతుందనటం లో ఎలాంటి సందేహం లేదు.

### 1. “eCourts Services” చరవాణి అప్లికేషన్ ని ఇన్స్టాల్ చేసుకోవడం ఎలా:


1.1. ఈ-కోర్ట్స్ వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవడం

1.2. గూగుల్ ప్లే స్టోర్ / ఆపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్ లోడ్  చేసుకోవడం

## 1.1. ఈ-కోర్ట్ వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్  చేసుకోవడం


ఇ-సర్వీస్ యాప్ ని గూగుల్ ప్లే స్టోర్ నుంచి కానీ, ఆపిల్ యాప్ స్టోర్ నుంచి కానీ డౌన్ లోడ్ చేసుకోవచ్చు. ఈ-కోర్ట్స్ వెబ్ సైట్ నందు ఈ రెండు యాప్ స్టోర్ లకి లింకులని అందుబాటులో ఉంచడమైనది. ఈ లింకులకి సంబంధించిన స్క్రీన్ షాట్ కింద పొందుపర్చడమైనది. చరవాణి లో అప్లికేషన్ సంస్థాపన (ఇన్ స్టలేషన్) పూర్తవగానే అప్లికేషన్ ని తెరవడానికి నోటిఫికేషన్ వస్తుంది, అప్లికేషన్ తెరిచిన తరవాతి స్క్రీన్ షాట్ కింద పొందుపరచడమైనది.



## 1.2. గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్ లోడ్  చేసుకోవడం

మీ దగ్గర ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ కనుక ఉన్నట్లయితే, గూగుల్ ప్లే స్టోర్ నందు e-Courts Services యాప్ కోసం వెతకండి, ఆ తర్వాత Install బటన్ నొక్కడం ద్వారా ఈ అప్లికేషన్ ని డౌన్ లోడ్  చేసుకోండి.







## 1.3. ఆపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్ లోడ్  చేసుకోవడం

మీ దగ్గర ఐఫోన్ కనుక ఉన్నట్లయితే, ఆపిల్ యాప్ స్టోర్ నందు e-Courts Services mobile app కోసం వెతకండి, ఆ తర్వాత Install బటన్ నొక్కడం ద్వారా ఈ అప్లికేషన్ ని డౌన్ లోడ్  చేసుకోండి. ఐపాడ్ కొరకు కూడా ఈ అప్లికేషన్ ని డౌన్ లోడ్  చేసుకోవచ్చు.

## 2. ఈ-కోర్ట్స్ యాప్ ని సన్నద్ధ పరచుట:




ప్రస్తుత వెర్షన్ లో ఈ-కోర్ట్స్ యాప్ మూడు విభాగాలలో సేవలని అందిస్తుంది;

**(a) రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము**

**(b) జిల్లా న్యాయస్థానం**

**(c) రెండూ.**

ఈ-కోర్ట్స్ చరవాణి అప్లికేషన్ని ఉన్నత న్యాయస్థానం నుంచి కాని జిల్లా న్యాయస్థానం నుంచి కానీ, లేదా రెండింటి నుంచి కానీ వ్యాజ్యాలని గ్రహించేవిధముగా కన్ఫిగర్ చేయవచ్చు. దీనికోసం అప్లికేషన్ లోని Configure మెనూ ని వాడవలెను. ఇందులో ఉన్నత న్యాయస్థానం, జిల్లా న్యాయస్థానం మరియు రెండూ అనే రేడియో బటన్ లు కనపడతాయి. అవసరాన్ని బట్టి కావలసిన కేసు ఎక్కడ ఉందో అటువంటి న్యాయస్థానాన్ని సెలెక్ట్ చేసుకోవడం ద్వారా కేసు వివరాలు పొందే వీలుంటుంది.

## 3. ఈ-కోర్ట్స్ చరవాణి అప్లికేషన్ ఆరు భారతీయ భాషలలో (త్వరలో) :

ఈ-కోర్ట్స్ చరవాణి అప్లికేషన్ యొక్క తాజా వెర్షన్ ఆరు భారతీయ భాషలలో అందుబాటులో ఉంటుంది. ఈ ఆరు భారతీయ భాషలకి సంభందించిన అప్లికేషన్స్ యొక్క స్క్రీన్ షాట్స్ అందుబాటులోకి వచ్చాక పొందు పరచబడతాయి.


- **హింది**
- **కన్నడ**
- **మరాఠీ**
- **గుజరాతీ**
- **తమిళం**
- **తెలుగు**

## 4. ఈ-కోర్ట్స్ చరవాణి అప్లికేషన్ లో తప్పనిసరిగా తెలుసుకోవలసిన ఐకాన్లు:



### 4.1. స్వాగత పేజీ


ఈ-కోర్ట్స్ చరవాణి అప్లికేషన్ యొక్క స్వాగత పేజీ.




### 4.2. మెనూ లిస్ట్ ఐకాన్:



ఈ మూడు అడ్డగీతల ఐకాన్ ని నొక్కగానే ఈ-కోర్ట్స్ చరవాణి అప్లికేషన్ యొక్క మెనూ జాబితా ని చూపెడుతుంది.



**4.3. జిల్లా న్యాయస్థానం / ఉన్నత న్యాయస్థానం కేసు వివరాలు:**


చరవాణి అప్లికేషన్ని మీకు కావలసిన న్యాయస్థానం, జిల్లా న్యాయస్థానం లేదా ఉన్నత న్యాయస్థానం లేదా రెండింటి ని అనుసంధానించే విధముగా ఏర్పాటు చేసుకోవచ్చు..




**4.4. ప్రధాన మెనూ ఎంపికలు:**

i. CNR శోధన; ii. కేసు స్థితి (శోధన);

iii. రోజు వారి వ్యాజ్య జాబితా; iv. "మై కేసెస్" ఎంపిక.




**4.5. CNR శోధన (CNR Search):**

CNR ఐకాన్ ని నొక్కి **CNR సంఖ్య** దాఖలు చేయడం ద్వారా సంబంధిత కేసు స్థితిగతులను పొందవచ్చు.




**4.6. కేసు స్థితి శోధన (Case Status Search):**


కేసు స్టేటస్ ఎంపిక ని ఉపయోగించి కిందనివ్వబడిన తొమ్మిది వివరాలలో ఏదేని ఒకటి దాఖలు చేసి కేసు స్థితిని పొందవచ్చు. Case Number (కేసు సంఖ్య) Party Name (కక్షిదారుడి పేరు)

Filing number (ఫైలింగ్ సంఖ్య) FIR

Advocate (న్యాయవాది పేరు) Act. (చట్టం వివరాలు)


Case Type (కేసు రకం) Caveat

Pre Trial Application (విచారణా-పూర్వపు దరఖాస్తు)




**4.7. రోజువారీ వ్యాజ్య జాబితా (Cause List):**


ఈ ఐకాన్ ఉపయోగించి రోజువారీ **వ్యాజ్య జాబితాని** పొందవచ్చు.



| | |
|---|---|
| **4.8. మై కేసెస్ (My cases) :**<br>మీరు వ్యక్తిగతీకరించిన కేసుల జాబితా ఇక్కడ నమోదు చేసుకోవచ్చు. |  |
| **4.9. మై కేసెస్- తేది వారి / జిల్లా వారి (My cases Date wise/ District wise):**<br>మై కేసెస్ రెండు విధములుగా చూపబడతాయి, తేది వారీగా మరియు జిల్లా వారీగా. మీకు కావలసిన విధముగా ఎంచుకొనవచ్చు. |  |
| **4.10. కేలండర్ ఎంపిక (Calendar option):**<br>కేలెండరు ఎంపిక మీ కేసు వివరాలని కేలెండరులో తేదివారీగా చూపెడుతుంది. |  |
| **4.11. రిఫ్రెష్ బటన్ (Refresh button):**<br>ఈ బటన్ నొక్కగానే మొత్తం సమాచారం నవీకరించబడుతుంది. |  |
| **4.12. మై కేసెస్ లో శోధన ఎంపిక (Search option under My cases):**<br>మై కేసెస్ లో మీయొక్క కేసుల్ని శోధించడానికి ఈ ఎంపికని ఉపయోగించండి. |  |
| **4.13. క్విక్ రెస్పాన్స్ కోడ్ (QR Code):**<br>ప్రతి కేసుకి ఒక QR కోడ్ కేటాయించబడింది. దీనిని ఉపయోగించి కేసు చరిత్ర ని తెలుసుకోవచ్చు. |  |

### 4.14. స్కాన్ QR కోడ్ (Scan QR Code):

ఒక కేసుకి కేటాయించబడిన QR కోడ్ ని కేసు యొక్క దస్తావేజుల కట్టమీద అతికించినట్లయితే, ఆ QR కోడ్ ని ఈ ఎంపిక ద్వారా స్కాన్ చేసి సంబంధిత కేసు వివరాలని, చరిత్రని పొందవచ్చు.




### 4.5. IA వివరములు (IA details):

**సంబంధిత న్యాయస్థానం వారు ఒక కేసు కి సంబంధించిన** IA **వివరములు దాఖలు చేసి ఉన్నట్లయితే ఈ ఎంపిక ద్వారా ఆ** IA **వివరములు పొందవచ్చు.**

IA Details

| IA Number | Party | Date of Filing | Next Date | IA Status |
|---|---|---|---|---|
| IA/1/2019 | XXXXXXX XXXXXXX | 24-01-2019 | 28-05-2020 | Pending |

### 4.16. బదిలీ వివరములు (Transfer details):

ఒకవేళ కేసు ఒక న్యాయస్థానం నుంచి మరొక న్యాయస్థానముకి బదిలీ అయి ఉంటే ఆ వివరములు ఇక్కడ పొందవచ్చు.

Case Transfer Details Between The Courts

| Transfer Date | From Court No. and Judge | To Court No. and Judge |
|---|---|---|
| 17-07-2018 | 15 - District Judge-13 and Addl Sessions Judge Abad | 21 - Adhoc District Judge-5 Asst Sessions Judge Abad |

### 4.17. దిగువ న్యాయస్థానం సమాచారం (Subordinate Court Information):

అప్పీల్ దాఖలు చేసినట్లయితే దిగువ న్యాయస్థానం వివరాలు ఇక్కడ పొందవచ్చు.




Subordinate Court Information

| | |
|---|---|
| Court No. and Name | 5th Jt. Civil Judge J.D. J.M.F.C. Aurangabad |
| Case No. and Year | - 0000353 - 2014 |
| Case Decision Date | 14-11-2016 |

### 4.18. కేసు చరిత్ర (Case History):

కేసు చరిత్ర ఎంపిక నందు కేసు యొక్క మొత్తం చరిత్రని కిందనివ్వబడిన విభాగాలలో పొందవచ్చు.

- కేసు వివరాలు (Case Details),
- కేసు స్థితి (Case status),
- క్విక్ రెస్పాన్స్ కోడ్ (QR code),
- వాది మరియు న్యాయవాదులు (Petitioner and Advocates),
- ప్రతివాది మరియు న్యాయవాదులు (Respondent and advocates),
- చట్టాలు (Acts),
- కేసు విచారణా చరిత్ర (History of Case hearing),
- తుది ఉత్తర్వు/ తీర్పు (Final order/Judgment).



## 5. ఈ-కోర్ట్స్ సర్వీసెస్ యాప్ ని ఉపయోగించి కేసు యొక్క సమగ్ర చరిత్రని పొందండి



## 6. కేసు శోధన ఎంపిక (Search cases option):

ఈ-కోర్ట్స్ చరవాణి యాప్ లో ప్రధానంగా రెండు రకాలైన శోధనలు ఇవ్వబడినవి.

(i) CNR శోధన (CNR Search);

(ii) కేసు స్థితి (శోధన) (Case Status (Search)).

ఈ రెండింటిని క్రింద వివరముగా చూద్దాం.

## 7. CNR సంఖ్యనుపయోగించి కేసుల శోధన:




CNR సంఖ్యనుపయోగించి చరవాణి పరికరంలో కేసులని వేగంగా శోధించవచ్చు. CNR సంఖ్య గురించి మరింతగా తెలుసుకోవడానికి దయచేసి చదవడం కొనసాగించండి.

### 7.1. CNR సంఖ్య ఏమిటి:

CNR సంఖ్య అంటే కేసు నెంబర్ రికార్డు (Case Number Record), CNR అనేది అన్ని కేసులకు ఇవ్వబడే 16 అంకెల ప్రత్యేకమైన కోడ్. సంక్షిప్తంగా చెప్పాలంటే ఒక కేసుని సులభంగా గుర్తించడానికి ఇవ్వబడే ప్రత్యేకమైన గుర్తింపు సంఖ్య. కేసు ఇన్ఫర్మేషన్ సిస్టం (CIS) ద్వారా నమోదు చేయబడిన ప్రతి కేసుకి CNR సంఖ్య కేటాయించబడుతుంది. రైలు టికెట్ బుకింగ్ చేసుకొనే సమయంలో ఇవ్వబడే PNR సంఖ్య లాంటిదే CNR సంఖ్య. దీనిని ఉపయోగించి ఎవరైనా ఉన్నత న్యాయస్థానంలో కానీ జిల్లా న్యాయస్థానంలో కానీ కేసు వివరములు పొందవచ్చు.

| | |
|---|---|
| CNR సంఖ్య (16 అంకెలు) కింది వాటిని కలిగి ఉంటుంది<br>(రాష్ట్ర కోడ్) (జిల్లా కోడ్) (కోర్ట్ స్థాపక కోడ్) (కేసు ఫైలింగ్ సంఖ్య) (ఫైలింగ్ సంవత్సరం)<br>(State code) (District code) (Establishment code) (Case filing number)(Filing year) | (JK) (AN) (01) (000638) (2017) |

వేర్వేరు రాష్ట్రాలకు (పంజాబ్, మేఘాలయ, తమిళనాడు) సంబంధించిన CNR సంఖ్య యొక్క ఉదాహరణలు కింద పేర్కొనడమైనది.

| CNR Number | PBJL01-015294-2016 | MLSH04-000548-2017 | TNSA06-000398-2017 |
|---|---|---|---|
| State code (2 digits) | PB (Punjab) | ML (Megalaya ) | TN (Tamil Nadu) |
| District Code (2 digits) | JL (Jalandar) | SH (East Khasi district) | SA (Salem district) |
| Establishment Code (2 digits) | (01) (District and sessionscourt Establishment) | 04 (Chief Judicial Magistrate Establishment) | 05 (Principal District Munsif Establishment) |
| Case filing number (6 digits) | 014824 (Case number) | 000548 (Case Number) | 000470 (Case Number) |
| Filing year (4 digits) | 2015 (Filing Year) | 2017 (Filing Year) | 2017 (Filing Year) |
| Total (16digit) (State code) (District code) (Establishment code) (Case filing number) (Filing year) | (PB)(JL)(01) (014824)(2015) (Total 16 digits) | (ML)(SH)(04) (000548)(2017) (Total 16 digits) | (TN)(SA)(05) (000470)(2017) (Total 16 digits) |

## 7.2. CNR సంఖ్య తెలుసుకోవడమెలా:

కక్షిదారులు / న్యాయవాదులు, మరే ఇతరులైనా రెండు విధములుగా CNR సంఖ్య ని తెలుసుకోవచ్చు:

(i) ఈ-కోర్ట్స్ సర్వీసెస్ చరవాణి యాప్ ద్వారా;

(ii) ఈ-కోర్ట్స్ సర్వీసెస్ వెబ్ సైట్ ద్వారా.

## 7.3. ఈ-కోర్ట్స్ చరవాణి యాప్ ద్వారా CNR సంఖ్యని పొందడమెలా:




CNR సంఖ్యని పొందడానికి మీ వద్ద జిల్లా, న్యాయస్థానం పేరు, లేదా మరి ఏ ఇతర వివరాలైనా, అంటే కేసు నంబర్ కానీ, ఫైలింగ్ నంబర్ కానీ లేదా కక్షిదారుడి పేరు కానీ ఉండి ఉండాలి. కేసు నంబర్ ఉపయోగించి CNR సంఖ్యని పొందే ప్రక్రియని దశల వారీగా చూద్దాం. ఉదాహరణకి: అవినాశి, తిరుపూరు జిల్లా, తమిళనాడు సబ్ కోర్ట్ లో విచారణలో ఉన్న OS 50 /2017 కేసుని తీసుకుందాం.

**Step 1:** ఈ-కోర్ట్స్ సర్వీసెస్ యాప్ ని తెరవండి.

**Step 2:** ప్రధాన మెనూ నుంచి కేసు స్టేటస్ (Case status) ని ఎంచుకోండి.

**Step 3:**

- కేసు స్టేటస్ (Case status) ని నొక్కండి
- రాష్ట్రము, జిల్లా లను ఎంచుకోండి. –
- కేసు నంబర్ (Case number) ఎంపికని ఎంచుకోండి.
- కేసు రకముని (Case Type)` ఎంచుకోండి.
- కేసు నంబర్ని నింపండి.
- సంవత్సరముని నింపండి.
- గో(Go) ని నొక్కండి.
- న్యాయస్థానం పేరు మీద నొక్కిన వెంటనే కేసు వివరాలు కనపడతాయి.

  కేసు నంబర్ (OS 50 /2017) మీద నొక్కండి, కేసు నంబర్ అండర్ లైన్ చేయబడి నీలం రంగులో కనపడుతుంది.
- CNR నంబర్ తో పాటు కేసు వివరాలు ప్రత్యక్షమవుతాయి.
- ఈ దశలవారీ ప్రక్రియ సులభంగా అర్థం చేసుకోవడానికి ఇక్కడ స్క్రీన్ షాట్లని పొందుపరచడం జరిగినది.


Case History
Sub Court,Avinashi

| Case Details | |
|---|---|
| Case Type | OS |
| Filing Number | 50/2017 |
| Filing Date | 24-06-2009 |
| Registration Number | 50/2017 |
| Registration Date | 24-06-2009 |
| CNR Number | TNTI160001902017 |

## 7.4. CNR సంఖ్యని ఉపయోగించి కేసుని శోధించడమెలా

ఇప్పుడు CNR సంఖ్యని ఉపయోగించి కేసు వివరములు శోధించడమెలాగో చూద్దాం

**Step 1:** చరవాణి యాప్ లో CNR ఐకాన్ ని నొక్కండి


**Step 2:** CNR సంఖ్యని దాఖలు చేయండి

**Step 3:** Search బటన్ ని నొక్కండి

**Step 4:** కేసు చరిత్ర ప్రదర్శించబడుతుంది * కేసు వివరాలు * కేసు స్థితి * వాది మరియు అతడి తరపు న్యాయవాది వివరాలు * ప్రతివాది మరియు అతడి తరపు న్యాయవాది వివరాలు * ఏ చట్టము కింద కేసు నమోదై ఉన్నది * FIR వివరాలు * కేసు విచారణా చరిత్ర * తుది ఉత్తర్వులు / తీర్పులు.

**Step 5:** "Case Details " శీర్షికని నొక్కండి

**Step 6:** కేసు వివరాలు ప్రదర్శించబడతాయి, CNR సంఖ్యతో సహా.




(ఈ 6 దశల ప్రక్రియని సులభంగా అర్థం చేసుకోవడానికి కింద స్క్రీన్ షాట్లని పొందుపరచడం జరిగినది)

## 8. వివిధ ఎంపికలని ఉపయోగించి కేసు స్థితిని శోధించండి

క్రింద ఇవ్వబడిన వాటిలో మీకు తెలిసిన ఏదైనా ఒక వివరముతో మీ కేసు యొక్క స్థితిగతులని శోధించండి.

(i) కేసు సంఖ్య (Case Number)

(ii) ఫైలింగ్ సంఖ్య (Filing number)

(iii) న్యాయవాది (Advocate)

(iv) కేసు రకము (Case Type)

(v) కక్షిదారుని పేరు (Party Name)


(vi) FIR సంఖ్య (FIR number)

(vii) చట్టము (Act)

(viii) విచారణా పూర్వపు దరఖాస్తు (Pre Trial Application)

(ix) కేవియట్ (Caveat).


ఎవరికైనా CNR సంఖ్య తెలియకపోతే పైన పేర్కొన్న వాటిలో ఏదేని ఒక ఎంపికతో కేసు వివరములు తెలుసుకోవచ్చు. ఇప్పుడు మొదటి ఎంపిక అంటే కేసు సంఖ్య గురించి మరింతగా తెలుసుకుందాం.





చరవాణి యాప్ లో 'Case Status ' ని నొక్కండి --> రాష్ట్రము మరియు జిల్లాని ఎంచుకోండి --> అక్కడ ఉన్న వాటిలో ఏదేని ఒక ఎంపిక పైన నొక్కండి --> సంభందిత ఫారం తెరవబడుతుంది --> వివరాలని పూరించండి --> కేసుల చిట్టా ప్రదర్శించబడుతుంది --> ఏదేని ఒక కేసు సంఖ్య మీద నొక్కినట్లయితే ఆ కేసు సంబంధిత చరిత్ర విస్తరించబడుతుంది --> శీర్షికల మీద నొక్కినట్లయితే మరిన్ని వివరాలు ప్రదర్శించబడతాయి.

## 8.1 కేసు సంఖ్య ని ఉపయోగించి కేసు స్థితిని తెలుసుకోవడం

ఇప్పుడు మొదటి ఎంపిక అంటే కేసు సంఖ్య ని ఉపయోగించి ఈ-కోర్ట్స్ చరవాణి యాప్ లో కేసు స్థితి ని తెలుసుకోవడమెలాగో చూద్దాం




Step 1: ఈ-కోర్ట్స్ మెనూ లో కేసు స్టేటస్ మీద నొక్కండి

Step 2: రాష్ట్రం మరియు జిల్లాలని ఎంచుకోండి

Step 3: కేసు సంఖ్య ఎంపిక మీద నొక్కండి

4 Step 4: కేసు సంఖ్య మీద నొక్కగానే సంబంధిత ఫారం తెరుచుకుంటుంది, దానిలో కింది వివరాలు దాఖలు చేయండి

* న్యాయస్థాన ప్రాంగణం వివరాలు
* కేసు రకము
* కేసు సంఖ్య
* సంవత్సరము

5 Step 5: వివరాలు దాఖలు చేసాక గో (Go) బటన్ ని నొక్కండి

Step 6: మొత్తం కేసులు ప్రదర్శించబడతాయి

Step 7: ఏదేని ఒక కేసు సంఖ్య మీద నొక్కినట్లయితే కింది వివరాలతో కూడిన మెనూ ప్రత్యక్షమవుతుంది

(i) కేసు వివరాలు

(ii) కేసు స్థితి

(iii) వాది మరియు వాది తరపు న్యాయవాది

(iv) ప్రతివాది మరియు ప్రతివాది తరపు న్యాయవాది

(v) చట్టం

(vi) FIR వివరాలు

(vii) దిగువ న్యాయస్థానం వివరాలు

(viii) కేసు విచారణా చరిత్ర


(ix) మధ్యంతర ఉత్తర్వులు

(x) తుది ఉత్తర్వులు/తీర్పులు

★ కేసు స్థితి ఎంపిక ని వాడిన ప్రతిసారీ రాష్ట్రము మరియు జిల్లా వివరాలు దాఖలు చేయబడినవో లేదో సరిచూసుకోండి.

## 8.2 ఫైలింగ్ సంఖ్య ని ఉపయోగించి కేసు స్థితిని తెలుసుకోవడం:

కేసు స్టేటస్ లో రెండో ఎంపిక ఫైలింగ్ సంఖ్యని ఉపయోగించి కేసు స్థితి ని తెలుసుకోవడం.




## 8.3 న్యాయవాది ఎంపికని ఉపయోగించి కేసు స్థితి ని తెలుసుకోవడం

ఈ ఎంపిక ఒక గుమస్తా చేసే పనులని చేస్తూ న్యాయవాదులకు సాంకేతిక గుమస్తా/ సహాయకారిగా పనిచేస్తుంది. ఒక న్యాయవాది పేరు మీద అన్ని న్యాయస్థానాల్లో ఎన్ని కేసులు పరిష్కరించబడకుండా ఉన్నాయో, ఏదైనా ఒక రోజు ఎన్ని కేసులు విచారణకు రానున్నాయో, మరియు ఒక్కొక్క కేసు యొక్క స్థితిగతులేంటో ఇలాంటి వివరాలన్నీ న్యాయవాదులు తమ అరచేతిలోనే 24 గంటలు తెలుసుకోవచ్చు. దీనిలో న్యాయవాదులకు మూడు ఎంపికలు ఇవ్వబడినవి.


**(i) న్యాయవాది పేరు తో వెతకడం**

**(ii) బార్ కోడ్ తో వెతకడం**

**(iii) ఎంపిక చేసుకున్న తేది లో రోజు వారీ జాబితా లో ఉన్న ఎవరైనా ఒక న్యాయవాది యొక్క కేసుల్ని వెతకడం**


### 8.3.1 న్యాయవాది పేరుతో వెతకడం:

ఎవరైనా ఒక న్యాయవాది తన పేరుతో ఎన్ని కేసులు పరిష్కరించబడకుండా ఉన్నాయో, ఎన్ని పరిష్కరించబడ్డాయో, ఇలాంటి వివరాలన్నీ న్యాయవాది ఈ ఎంపికని ఉపయోగించి వెతకడం ద్వారా తెలుసుకోవచ్చు.




ఉదాహరణకి పక్కన ఉన్న స్క్రీన్ షాట్లో "రాజప్ప" అనే న్యాయవాదికి సంబంధించిన తమిళనాడు రాష్ట్రములో తంజావూరులో విచారణలో ఉన్న 13 కేసుల వివరాలు చూపెట్టబడినవి, అలాగే ఒక్కో న్యాయస్థానంలో విచారణలో ఉన్న కేసులు చూపెట్టబడినవి. ఏదేని ఒక కేసు సంఖ్య మీద నొక్కినట్లయితే దానికి సంబంధిన వివరాలన్నీ కేసు చరిత్రతో సహా కనపడతాయి.

### 8.3.2. బార్ కోడ్ ఉపయోగించి వెతకడం:





న్యాయవాది యొక్క బార్ కోడ్ ని ఉపయోగించి కూడా కేసుల్ని వెతకవచ్చు. ఒక న్యాయవాది కి సంబంధించిన ఒక జిల్లాలో ఉన్న అన్ని న్యాయస్థానాలలో విచారణలో ఉన్న మరియు తీర్పులు వెలువడిన అన్ని కేసుల వివరాలు పొందవచ్చు. ఉదాహరణకి ఝార్ఖండ్ రాష్ట్రములో ఉన్న ఒక న్యాయవాది హుస్సేన్ హైకల్ యొక్క బార్ కోడ్ ని ఉపయోగించి వెతకగా తనకి సంబంధించిన 131 కేసుల వివరాలు పక్కన స్క్రీన్స్ షాట్లో చూపెట్టిన విధంగా కనపడతాయి.

## 8.3.3 తేదివారీ జాబితా (న్యాయవాదుల రోజువారీ వ్యాజ్య జాబితా) (Cause list) నుపయోగించి వెతకడం

ఒక న్యాయవాది తన పేరుతో నున్న రోజువారీ వ్యాజ్య జాబితా (cause list) ని చూడదలచుకుంటే, అంటే ఒక నిర్ణీత రోజునందు ఒక నిర్ణీత న్యాయస్థానంలో తనకి సంబంధించిన కేసులు ఎన్ని ఆ రోజు జాబితాలో పొందుపర్చబడ్డాయో తెలుసుకోవడానికి ఈ ఎంపిక ని ఉపయోగించవచ్చు. దీని ద్వారా కేసుల జాబితా మాత్రమే కాకుండా దానిలో ఉన్న ఒక్కో కేసు స్థితి ని కూడా చూసుకోవచ్చు..





## 8.4. కేసు రకమును (Case Type) ఉపయోగించి కేసు స్థితిని తెలుసుకోవడం:

కేసు రకమును(Case type) నొక్కండి --> కేసు రకము ఎంపికని నొక్కండి --> న్యాయస్థాన ప్రాంగణము ఎంపికని ఎంచుకోండి --> కేసు రకమును ఎంచుకోండి --> సంవత్సరమును నింపండి --> Pending / Disposal రేడియో బటన్ లో కావలసినదాన్ని ఎంచుకోండి --> Go మీద నొక్కండి --> ఎంచుకున్న కేసు రకముకి సంబంధించిన కేసుల జాబితా కనపడుతుంది --> ఏదేని ఒక కేసు మీద నొక్కినట్లయితే దాని పూర్వాపరాలు కనపడతాయి --> దానికి సంబంధించిన శీర్షికలపై నొక్కితే పూర్తి వివరాలు కనపడతాయి.

కింద చూపబడిన స్క్రీన్ షాట్లో "అప్పీళ్లని" ఎంచుకున్నారు, అందువలన అప్పీల్ సూట్లు (AS) కి సంబంధించిన జాబితా కనపడుతుంది. ఇలాగే, ఏ కేసు రకము కావాలంటే అది ఎంచుకొని సంబంధిత జాబితా పొందవచ్చు.







Sub Court,Avinashi : 49

| Sr.No | Case Number | Party Name |
|---|---|---|
| 1 | AS/57/2018 | Rajan nagar welfare Society vs SUBRAMANIAM |
| 2 | AS/56/2018 | Chinnasamy vs Deivasigamani(Died) |
| 3 | AS/55/2018 | Ramasamy gounder (DIED) vs Karuppa gounder (DIED) |
| 4 | AS/54/2018 | Kesavamorthy vs Ruckmani |
| 5 | AS/53/2018 | Poovathal vs Kumarasamy gounder |

## 8.5 కక్షిదారుడి (Party) ఎంపిక ద్వారా కేసు స్థితిని చూసుకోవడం:


కేసు స్టేటస్ ని నొక్కండి --> రాష్ట్రము, జిల్లాలని ఎంచుకోండి --> పార్టీ ఎంపికని ఎంచుకోండి --> న్యాయస్థాన ప్రాంగణంని ఎంచుకోండి --> వాది/ప్రతివాది పేరుని ఎంచుకోండి --> సంవత్సరముని నింపండి --> Pending / disposal రేడియో బటన్ లో కావలసినదానిని ఎంచుకోండి --> Go మీద నొక్కండి --> ఆ కక్షిదారుడి (Party ) పేరు మీద ఉన్న కేసుల జాబితా కనపడుతుంది --> కావలసిన కేసు సంఖ్య మీద నొక్కండి --> ఆ కేసు చరిత్ర మొత్తం కనపడుతుంది.




పైన చూపబడిన స్క్రీన్ షాట్లో కక్షిదారుడి పేరు "రామస్వామి" ని ఉపయోగించి వెతికినట్లయితే అతడి పేరుతో ఉన్న కేసుల వివరాల జాబితా కనపడింది. ఇదే విధంగా ఎవరి పేరుతోనైనా వెతికి వారి పేరుతో ఉన్న కేసుల జాబితాని పొందవచ్చు.

## 8.6 FIR సంఖ్యనుపయోగించి వెతకడం :

కేసు స్టేటస్ ని నొక్కండి --> రాష్ట్రము, జిల్లాలని ఎంచుకోండి --> FIR సంఖ్య ఎంపికని ఎంచుకోండి --> న్యాయస్థాన ప్రాంగణముని ఎంచుకోండి --> రక్షకభట నిలయాన్ని ఎంచుకోండి --> FIR సంఖ్య మరియు సంవత్సరాన్ని నింపండి --> Pending / disposal/both రేడియో బటన్ లో కావలసినదానిని ఎంచుకోండి --> Go మీద నొక్కండి--> ఆ FIR సంఖ్యతోనున్న కేసు ప్రత్యక్షమవుతుంది --> ఆ కేసు సంఖ్యని నొక్కండి --> ఆ కేసు యొక్క పూర్తి వివరములు ప్రత్యక్షమవుతాయి.





## 8.7 చట్ట వివరములని ఉపయోగించి వెతకడం :






## 8.8 ప్రీ-ట్రయల్ దరఖాస్తు:

రక్షకభట నిలయాన్ని ఎంచుకొని, FIR సంఖ్య ని మరియు సంవత్సరాన్ని నింపి, రిమాండ్/బెయిల్/ దరఖాస్తుని పొందవచ్చు.




## 8.9 కేవియట్:

కేవియట్ ని ఉపయోగించి కూడా వెతకవచ్చు.







## 9. ఈ-కోర్ట్స్ యాప్ ద్వారా రోజువారీ వ్యాజ్య జాబితాని (Cause list ) పొందడం:


ఈ-కోర్ట్స్ యాప్ నందు రోజువారీ వ్యాజ్య జాబితాని పొందే వీలు కల్పించడం ద్వారా కక్షిదారులకు, న్యాయవాదులకు మరియు న్యాయమూర్తులకు ఎంతో సౌలభ్యం కలుగుతుంది. ఈ యాప్ మూడు రకాల వ్యాజ్య జాబితాల్ని పొందే వీలు కల్పిస్తుంది (i) ఏదైనా న్యాయస్థానం యొక్క సివిల్ వ్యాజ్య జాబితా (ii) ఏదైనా న్యాయస్థానం యొక్క క్రిమినల్ వ్యాజ్య జాబితా (iii) న్యాయవాది వారీగా వ్యాజ్య జాబితా.

"Cause list " ఎంపిక ద్వారా సివిల్ మరియు క్రిమినల్ వ్యాజ్య జాబితాల్ని పొందే వీలుంది. న్యాయవాదుల వారీగా వ్యాజ్య జాబితాని "Advocate" ఎంపిక ద్వారా యాప్ లోకి ప్రవేశించి "Case Status Search" ఎంపిక ద్వారా పొందవచ్చు, ఈ ప్రక్రియని పైన "కేసు స్టేటస్ ద్వారా శోధన చేయడమెలా" అనే భాగంలో వివరించడం జరిగినది. Cause list ఎంపిక ద్వారా ఎవరైనా తమ కేసు ఒక నిర్ణీత తేదీలో వ్యాజ్య జాబితాలో ఉందా లేదా తెలుసుకోవచ్చు. ఇది న్యాయమూర్తులకు, న్యాయవాదులకు మరియు న్యాయస్థాన ఉద్యోగులకు తమ సమయ నిర్వహణకు ఎంతగానో సహాయకారి అవుతుంది. ఒక రోజులో ఎన్ని కేసులు జాబితాలో ఉన్నాయో చూసుకుంటే దానికి తగ్గట్టు వారు సన్నద్ధమవవచ్చు, ఇదంతా అరచేతిలోనే పొందే వీలుండటం వారి పనిని ఇంకా సులభతరం చేస్తుంది.

1. Cause list ఎంపికని నొక్కండి.
2. రాష్ట్రము, జిల్లాలని ఎంచుకోండి
3. న్యాయస్థాన ప్రాంగణముని ఎంచుకోండి
4. న్యాయస్థానము పేరుని ఎంచుకోండి
5. ఏ రోజుకైతే వ్యాజ్య జాబితా కావాలో ఆ తేదీని ఎంచుకోండి
6. సివిల్/క్రిమినల్ లో ఏదేని ఒకదాన్ని ఎంచుకోండి, సంబంధిత Cause list ప్రత్యక్షమవుతుంది
7. Search బాక్స్ ద్వారా జాబితాలోని ఏదేని ఒక కేసును వెతకవచ్చు.




## 10. My Cases ఎంపిక:




My cases అనేది న్యాయవాదులకు మరియు కక్షిదారులకు ఒక ఆకర్షణీయమైన సౌలభ్యం, ఎందుకంటే ఇది వారికి ఒక వ్యక్తిగత డిజిటల్ కేసు డైరీ లాగా ఉపయోగపడుతుంది. ఇది కేవలం ఈ-కోర్ట్స్ యాప్ లో మాత్రమే దొరికే ఉపయుక్తమైన ఫీచర్. న్యాయవాదులు మరియు కక్షిదారులు తమ కేసుల్ని My cases నందు పొందుపరచుకొని అవసరమైనప్పుడు చూసుకోవచ్చు.

### 10.1. My cases లో కేసుల్ని పొందుపర్చడమెలా:




My cases లో మీ కేసుల్ని పొందుపర్చుకోవాలనుకుంటే కింది మార్గదర్శకాలని అనుసరించండి:

i మీరు పొందుపర్చుకోవాలనుకుంటున్న కేసుని ఈ-కోర్ట్స్ యాప్ ని ఉపయోగించి వెతకండి.

ii పక్కన స్క్రీన్ షాట్లో చూపెట్టిన విధంగా కేసు పేజీలో కుడి వైపు ఎగువన "add case" అనే ఎంపిక కనపడుతుంది.

iii "Add Case " బటన్ ని నొక్కడం ద్వారా ఆ కేసుని "My cases " లో పొందుపర్చుకోవచ్చు.

న్యాయవాది కానీ, న్యాయవాది గుమస్తా కానీ ఇలా తమ కేసులు My cases లో పొందుపర్చుకోవడం ద్వారా తమ కేసుల డిజిటల్ డైరీని తమ అరచేతుల్లో పెట్టుకొని దాని తాజా నవీకరణలు మరియు స్థితిగతులు ఎప్పుడైనా ఎక్కడైనా పొందవచ్చు. సీనియర్ న్యాయవాదులు తమకి ముఖ్యమైన కేసుల్ని మాత్రమే పొందుపర్చుకొని వాటి నవీకరణాలని ఎవరి సహాయం లేకుండానే ఎప్పుడంటే అప్పుడు పొందవచ్చు. అలాగే

కక్షిదారులు, ప్రాసిక్యూటర్లు, ప్రభుత్వ న్యాయవాదులు, న్యాయస్థాన పోలీస్ కానిస్టేబుళ్లు, దర్యాప్తు అధికారులు, మొదలగు వారు తమ తమ కేసుల్ని ఇందులో పొందుపర్చుకొని ఎప్పుడంటే అప్పుడు వాటి నవీకరణలు పొందవచ్చు.

### 10.2. My cases నుంచి కేసుల్ని తీసివేయడమెలా:

My Cases నుంచి కేసుల్ని తీసివేయడానికి My Cases లో తీసివేయాల్సిన కేసుని తెరిచి, కుడివైపు ఎగువన కనపడే "Remove Case" ని నొక్కవలసి ఉంటుంది.




### 10.3.My cases లో అంతర్గత శోధన:




My Cases నందు ఎవరైనా అనేకమైన కేసుల్ని పొందుపర్చుకొని ఉంటే, వాటిలో నుంచి కావలసిన కేసుని వెతికే వీలుని ఈ ఎంపిక కల్పిస్తుంది. పక్కన స్క్రీన్ షాట్లో చూపెట్టిన విధంగా పేరు, కేసు సంఖ్యల వారీగా వెతికే వీలుంది.


### 10.4. రిఫ్రెష్ బటన్:




"My Cases" లో Today's Cases పక్కన ఉండే రిఫ్రెష్ బటన్ తో My Cases లో పొందుపర్చుకున్న కేసుల వివరాలు నవీకరించుకోవచ్చు. ఒకవేళ సాంకేతిక సమస్యల కారణంగా నవీకరణలు పొందలేక పోతే "Connection Error " అనే సూచిక కనపడుతుంది.

## 10.5.My Cases – తేదీ వారీ / జిల్లా వారీ డిస్ ప్లే ఎంపిక:

నవీకరించబడిన ఈ-కోర్ట్స్ చరవాణి యాప్ తేదీ వారీ మరియు జిల్లా వారీ కేసుల్ని చూసే వీలుంది. ఉదాహరణకి, తేదీ వారీ ఎంపికని కనుక ఎంచుకున్నట్లయితే క్యాలెండరులోని తేదీల వారీగా కేసుల జాబితా కనపడుతుంది. ఇది న్యాయవాదులకు మరియు వారి గుమస్తాలకు సహాయకారిగా ఉంటుంది. పక్కన స్క్రీన్ షాట్లో చూపెట్టిన విధముగా తేదీ వారీ మరియు జిల్లా వారీ జాబితా కనపడతాయి. జాబితాలోని ఏదేని ఒక కేసు సంఖ్య మీద నొక్కినట్లయితే దాని పూర్తి చరిత్ర తెరుచుకుంటుంది.





## 10.6. కేలెండరు:

కేలెండరు రూపంలో కూడా My Cases ని చూసుకొనే వీలుంది.




## 11. బ్యాకప్ సదుపాయం:





నవీకరించిన ఈ-కోర్ట్స్ చరవాణి యాప్ లో అందరి కోరిక మేరకు బ్యాక్ అప్ సదుపాయం జోడించబడినది. ఈ సదుపాయాన్ని ఉపయోగించి my cases లో వాడకందారు పొందుపరచుకున్న కేసులని ఎగుమతి మరియు దిగుమతి చేసుకోవచ్చు. మీరు ఈ-కోర్ట్స్ యాప్ లో చాలా కేసుల్ని పొందుపర్చుకొని ఉండి కొత్త చరవాణి పరికరాన్ని కొనుగోలు చేసి ఉన్నట్లయితే ఈ ఎంపిక ద్వారా మీ మొత్తం కేసుల వివరాలను కొత్త చరవాణి లోకి బదిలీ చేసుకోవచ్చు.

మెనూ బటన్ ని నొక్కి బ్యాకప్ సదుపాయాన్ని పొందవచ్చు. ఈ బటన్ ని నొక్కినప్పుడు, పక్కన స్క్రీన్ షాట్లో చూపెట్టిన విధంగా దిగుమతి మరియు ఎగుమతి (import, export ) ఎంపికలు కనపడతాయి. ఈ ప్రక్రియలో ఈ-కోర్ట్స్ చరవాణి యాప్ లోని సమాచారాన్ని కనీసం ఒక్కసారైనా ఈ-మెయిల్ లోకి కానీ, చరవాణి పరికరంలో స్థానికంగా గానీ, గూగుల్ డ్రైవ్ లో కానీ ఎగుమతి చేసుకొని ఉండటం, మరియు దానిని కాలానుగుణంగా నవీకరణగావించడం చాలా ముఖ్యమైన అంశం. ఇలా ఎగుమతి చేసుకొని ఉంటే మాత్రమే అవసరమైనప్పుడు మళ్ళీ దిగుమతి చేసుకొనే వీలుంటుంది. ఉదాహరణకి మీరు చరవాణి పరికరాన్ని ఛార్జింగ్ పెడుతున్నప్పుడు కానీ, మరెప్పుడైనా కానీ అందులోని సమాచారం తుడిచిపెట్టుకుపోయినప్పుడు, ఇలా ఎక్కడైనా ఎగుమతి చేసుకుని ఉన్న సమాచారాన్ని వెనువెంటనే దిగుమతి చేసుకొని వాడుకొనవచ్చును.

## 11.1 ఎగుమతి సౌలభ్యం (Export option):




ప్రధాన మెనూ కింద ఎగుమతి (export) ఎంపిక అందుబాటులో ఉంది. దీనిని ఎంచుకున్నప్పుడు ఫైళ్లని ఎక్కడికి ఎగుమతి చేయాలని ప్రశ్నిస్తుంది, మీరు మీ ఫైళ్లని ఈ-మెయిల్ ద్వారా కానీ, గూగుల్ డ్రైవ్ కి కానీ, చరవాణిలోనే స్థానికంగా కానీ ఎగుమతి లేదా బదిలీ చేయవచ్చు. ఒకవేళ గూగుల్ డ్రైవ్ ని కనుక ఎంచుకున్నట్లయితే గూగుల్ నుంచి భద్రతా సంబంధ ప్రశ్నలు ఎదురవవచ్చు, వాటిని అంగీకరించినట్లయితే మీ ఫైళ్లు గూగుల్ డ్రైవ్ కి ఎగుమతి అవుతాయి. మళ్ళీ అవసరమైనపుడు గూగుల్ డ్రైవ్ నుంచి ఈ ఫైళ్లని దిగుమతి చేసుకోవచ్చు.




పైన వివరించిన మూడు ఎంపికలు (i) ఈ-మెయిల్, (ii) గూగుల్ డ్రైవ్ లో భద్రపర్చుకోవడం మరియు (iii) చరవాణిలోనే స్థానికంగా భద్రపరచుకొనుట, వీటిని సులభంగా అర్థం చేసుకోవడానికి పక్కన స్క్రీన్ షాట్లు ఇవ్వడమైనది. ఈ మూడు ఎంపికలలో ఏదైనా ఒక దానిని ఉపయోగించి Text format లో ఫైళ్లని భద్రపరచుకోవచ్చు. ఎగుమతి పూర్తైన వెంటనే "Saved Successfully " అనే సమాచారం కనపడుతుంది. ఇలా ఎగుమతి చేసుకొని భద్రపరచుకున్న Text ఫైల్ ని ఎప్పుడైనా చరవాణి లోకి సంగ్రహించవచ్చు.

4



## 11.2. దిగుమతి సౌలభ్యం (Import option):

ఈ-కోర్ట్స్ చరవాణి యాప్ వాడకందారులు ఎంతగానో ఎదురుచూసిన ఎంపిక దిగుమతి (Import) సౌలభ్యం. మీ కేసు సమాచారం మొత్తం నిక్షిప్తమై ఉన్న మీ చరవాణి పరికరాన్ని మార్చుకోవాలనుకుంటే ఎలా? మీ చరవాణి పరికరం పాడైపోతే ఎలా? ఇలాంటి సందర్భాలలో ఈ దిగుమతి సౌలభ్యం ఎంతగానో ఉపయోగపడుతుంది. మీ కొత్త చరవాణి పరికరంలోకి గానీ, లేదా పొరపాటున మీ పరికరంలో నిక్షిప్తం చేసుకున్న సమాచారాన్ని తొలిగించి ఉన్నట్లయితే, ఈ సౌలభ్యాన్ని ఉపయోగించి దానిని తిరిగి పొందవచ్చు, మీ పూర్తి సమాచారాన్ని పునరుద్ధరించుకోవచ్చు.




Import ని ఎంచుకొని రెండు విధాలుగా సమాచారాన్ని దిగుమతి చేసుకోవచ్చు:

(i) గూగుల్ డ్రైవ్ నుంచి import చేసుకోవడం

(ii) వాడుతున్న పరికరంలో నుంచే import చేసుకోవడం

పక్కన ఉన్న స్క్రీన్ షాట్లో ఈ రెండు పద్ధతులని వివరించడం జరిగింది. గూగుల్ డ్రైవ్ నుంచి కనీసం ఒక్కసారైనా మీ చరవాణిలోకి సమాచారాన్ని దిగుమతి చేసుకోవలసిందిగా సలహా ఇవ్వడమైనది, ఇలా చేసేటప్పుడు

గూగుల్ డ్రైవ్ కొన్ని భద్రతాపరమైన అనుమతులు కోరుతుంది వాటిని అంగీకరించి సమాచారాన్ని దిగుమతి చేసుకోవచ్చు. import ని ఉపయోగించి మీ పాత చరవాణి నుంచి కొత్త చరవాణి లోకి సమాచార మార్పిడి చేసుకోవచ్చు అలాగే ఎందువల్లనైన సమాచారం కోల్పోయినట్లయితే దానిని పునరుద్ధరించవచ్చు..

## 12. క్విక్ రెస్పాన్స్ కోడ్ (QR Code) ని ఉపయోగించి కేసు స్థితిని తెలుసుకోవడం:

ఈ-కోర్ట్స్ చరవాణి యాప్ ని వాడుతున్నప్పుడు కేసు స్థితిగతుల్ని తెలుసుకోవడానికి కానీ, నవీకరణలను పొందడానికి గానీ మాటి మాటికీ CNR సంఖ్యని టైపు చేయడం కొంతమందికి ఇబ్బందికరంగా అనిపించవచ్చు. దీనికి ఈ-కోర్ట్స్ సర్వీసెస్ చరవాణి యాప్ అందించే సులభతరమైన ప్రత్యామ్నాయమే QR కోడ్ స్కాన్ నుపయోగించి కేసు వివరాలని, స్థితిగతుల్ని పొందడం.

**Step 1: మీ కేసుకి QR కోడ్ ని పొందటం:**

ఈ-కోర్ట్స్ సర్వీసెస్ చరవాణి యాప్ లో మీ కేసుకి సంబంధించిన 'Case History' నుంచి QR కోడ్ పొందడం (లేదా)

ఈ-కోర్ట్స్ సర్వీసెస్ వెబ్ సైట్ లో మీ కేసుకి సంబంధించిన 'Case History' నుంచి QR కోడ్ పొందడం https://eCourts.gov.in

**Step 2: QR కోడ్ ని ప్రింట్ తీసుకొని కేసు డాకెట్ మీద దానిని అతికించడం:**

తమ కేసుకి సంబంధించిన QR కోడ్ ని పొంది దానిని ఆ కేసు దస్తావేజుల మీద అతికించుకోవచ్చు.

## Step 3: QR కోడ్ ని స్కాన్ చేయడం:


ఈ-కోర్ట్స్ చరవాణి యాప్ లో ఉన్న ఈ సదుపాయం వాడి కేసు దస్తావేజుమీద అతికించి ఉన్న QR కోడ్ ని స్కాన్ చేసి ఆ కేసు యొక్క స్థితిని పొందవచ్చు. న్యాయస్థానాల్లో చాల కేసులు పెండింగులో ఉన్న



న్యాయవాదులు, ప్రభుత్వరంగ సంస్థలు, ప్రైవేట్ రంగ సంస్థలు మొ. వాటికి ఈ సదుపాయం చాల ఉపయోగకరం. వీరందరూ QR కోడ్లనీ తమ కేసు ఫైళ్ల మీద అతికించుకొని అవసరమైనప్పుడు వాటిని స్కాన్ చేసి కేసు స్థితిగతుల్ని ఎలాంటి జాప్యం లేకుండా ఎలాంటి వివరాలు టైపు చేయనవసరం లేకుండా వెనువెంటనే పొందవచ్చు.

## 13 అంతర్జాల సేవలు అందుబాటులో లేని ప్రదేశాలలో సంక్షిప్త సందేశాల (SMS) ద్వారా కేసు స్థితిని పొందుట:

మన దేశంలో 50 % కంటే ఎక్కువ మందికి అంతర్జాల సేవలు అందుబాటులో లేవు, మాననీయ చైర్మన్ గారు పలు సందర్భాలలో చెప్పినట్టు, మన వ్యవస్థ అందరినీ కలుపుకొని వెళ్లే విధంగా ఉండాలి, ప్రజల మధ్య సాంకేతిక విభజనని మరియు అడ్డుగోడలని బద్దలు కొట్టే విధంగా ఉండాలి. SMS ద్వారా అంతర్జాలం అందుబాటులో లేని వారికి కేసు స్థితిని అందించడం ఇలాంటి సదుద్దేశ్యంతో కూడిన ఆలోచనే. అంతర్జాలం అందుబాటులో లేనట్లయితే eCourts <Space> <మీ CNR సంఖ్య> ని టైపు చేసి 9766899899 నంబరుకి పంపి కేసు స్థితిని పొందవచ్చు.




## 14. ఈ-కోర్ట్స్ స్వయంచాలిత ఈ-మెయిల్ సదుపాయం (Automated email services) ద్వారా కేసు స్థితిని తెలుసుకోవడం:


ఈ-కోర్ట్స్ చరవాణి యాప్ కి ఈ సదుపాయానికి ప్రత్యక్ష సంబంధం లేకున్నా, కేసు సంబంధిత సమాచారాన్ని మెయిల్ రూపంలో అందిస్తుంది కాబట్టి, మీకు కనుక చరవాణి లో ఈ-మెయిల్ లని తరచుగా చూసుకునే అలవాటు ఉంటే ఈ సదుపాయం ఉపయోగకరంగా ఉంటుంది. ఈ-కోర్ట్స్ ప్రాజెక్ట్ లో భాగంగా కక్షిదారులకు మరియు న్యాయవాదులకు కేసు సంభందిత సమాచారం ఇవ్వడం కొరకు స్వయంచాలిత ఈ మెయిల్ సదుపాయం కల్పించబడింది. దీని ద్వారా తమ ఈ-మెయిల్ చిరునామాలు నమోదు చేసుకున్న కక్షిదారులకు, న్యాయవాదులకు కేసు నవీకరణలు, తదుపరి విచారణ తేదీలు, ఉత్తర్వులు మరియు తీర్పులకి సంబంధించిన నకళ్లు మరియు రోజు వారీ వ్యాజ్య జాబితాలు ఈ-మెయిల్ ద్వారా పంపించబడతాయి. ఈ సదుపాయాన్ని పొందాలనుకునే వారు తమ ఈ-మెయిల్ చిరునామాలను సంబంధిత న్యాయస్థానంలో నమోదు చేయించుకోనవలెను. ధృవీకృత నకళ్లు (Certified copy) కూడా ఈ-మెయిల్ ద్వారా పొందే రోజు ఎంతో దూరంలో లేదు.

### 14.1 అవినాశి సబ్ కోర్ట్ నుంచి స్వయంచాలిత ఈ-మెయిళ్లని పంపడం:

అవినాశి సబ్ కోర్ట్ లో ప్రాక్టీస్ చేస్తున్న ఒక న్యాయవాదికి తన కేసు విచారణకి సంబంధించిన సమాచారం తో కూడిన ఒక స్వయంచాలిత ఈ-మెయిల్ అందడంతో ఆమె తన ఉత్సాహాన్ని మరియు సంతోషాన్ని పంచుకున్నారు. దానికి సంబంధించిన స్క్రీన్ షాట్ ఇక్కడ పొందుపరచడం జరిగింది. ఇంట్లోనే సౌకర్యవంతంగా ఉంటూ ధ్రువీకృత నకళ్లని ఈ-మెయిల్ ద్వారా పొందే రోజు ఎంతో దూరంలో లేదు.



## 15. ఈ-కోర్ట్స్ యాప్ ద్వారా India Code ని పొందటం:





ఈ-కోర్ట్స్ యాప్ లో 'India Code ' పొందే వీలుని కొత్తగా జతచేయడమైనది. దీని ద్వారా అన్ని శాసనాలు, చట్టాలు, నిబంధనలు, ప్రకటనలు మొ. వాటిని మీ అరచేతిలోనే పొందే వీలుంటుంది. కావలసిన చట్టాలని మీ పరికరంలోనే ఎప్పుడైనా పొందవచ్చు, ఉదాహరణకి మీరు CPC లో ఏదైనా విభాగం చూడాలనుకుంటే పక్కన స్క్రీన్ షాట్లో చూపెట్టిన విధంగా పొందవచ్చు.

## 15.1. ఇండియా కోడ్ (India Code ) ద్వారా ఏదైనా చట్టాన్ని / శాసనాన్ని వెతకడం:




మీరు శాసనాలు వెతకదల్చుకుంటే "Search Box " లో మీకు కావలసిన శాసనం పేరుతో వెతకవచ్చు. ఉదాహరణకి మీకు Criminal Procedure Code కావాలంటే సెర్చ్ బాక్స్ లో టైపు చేసి వెతకవచ్చు.

## 16. న్యాయస్థాన ప్రాంగణముని భౌగోళిక పటములో గుర్తించడం (Court Complex Locator):




ఈ-కోర్ట్స్ యాప్ నందు కొత్తగా న్యాయస్థాన ప్రాంగణముని భౌగోళిక పటమునందు గుర్తించే సదుపాయం కల్పించబడినది, ఇది కక్షిదారులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఎవరైనా ఒక కక్షిదారుడు న్యాయస్థానం నుంచి తాఖీదు పొంది ఉండి ఆ న్యాయస్థానం ఎక్కడ ఉందో తెలియకపోతే అటువంటి వారు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకొని న్యాయస్థాన ప్రాంగణము యొక్క చిరునామాని తేలికగా పొందవచ్చు మరియు భౌగోళిక పటములో దానిని గుర్తించవచ్చు. భారత దేశం యొక్క మాపింగ్ యాప్ ఐన "BHUVAN" ని వాడి న్యాయస్థాన ప్రాంగణము యొక్క చిరునామా ని పొందవచ్చు. దీనికి సంబంధించిన స్క్రీన్ షాట్ ని పక్కన చూడవచ్చు.


## 17.ఈ-కోర్ట్స్ యాప్ నందు ఇ-ఫైలింగ్ (e-filing) లింక్:




ఈ-కోర్ట్స్ కి సంబంధించిన ఇ-ఫైలింగ్, ఇ-పేమెంట్, NJDG మొ. సేవల లింకులని ఈ-కోర్ట్స్ చరవాణి యాప్ నందు పొందుపరచడమైనది. ఇ-ఫైలింగ్ లింక్ మీద నొక్కినట్లయితే మిమ్మల్ని ఇ-ఫైలింగ్ యొక్క పోర్టల్(e-filing portal https://efiling.ecourts.gov.in) కి తీసుకువెళ్లడం జరుగుతుంది, అక్కడ కనపడే భారతదేశ పటము నందు మీ రాష్ట్రముని ఎంచుకొని ఇ-ఫైలింగ్ ద్వారా మీ వ్యాజ్యాలని దాఖలు చేసుకోవచ్చు. అలాగే ఇక్కడ పొందుపరచబడిన వీడియోలని మరియు మార్గదర్శులని చూసుకొని ఇ-ఫైలింగ్ యొక్క విధివిధానాలని తెలుసుకొని సాంకేతిక యుగ న్యాయవాదిగా నిలవవచ్చు.

## 18. ఈ-కోర్ట్స్ యాప్ నందు ఇ-పే (e-Pay) లింక్:

మీరు ఇ-పే లింకు మీద నొక్కినట్లయితే ఈ-కోర్ట్స్ యాప్ మిమ్మల్ని ఇ-పేమెంట్ యొక్క పోర్టల్ ఐన https://pay.ecourts.gov.in కి తీసుకువెళుతుంది. ఈ పోర్టల్ నుంచి మీరు డిజిటల్ చెల్లింపు సౌలభ్యాన్ని పొంది, కోర్ట్ ఫీజు, జుడీషియల్ డిపాజిట్లు, జరిమానాలు మరియు అపరాధ రుసుములు చెల్లించవచ్చు. మీరు మీ వ్యాజ్యం యొక్క కేసు సంఖ్యని కానీ, CNR సంఖ్యని కానీ ఉపయోగించి చరవాణి పరికరం ద్వారా చెల్లింపులు జరపవచ్చు.





## 19. ఈ-కోర్ట్స్ యాప్ నందు NJDG లింక్:


మీరు NJDG లింకు మీద నొక్కినట్లయితే ఈ-కోర్ట్స్ యాప్ మిమ్మల్ని NJDG యొక్క పోర్టల్ అయిన https://njdg.eCourts.gov.in కి తీసుకువెళుతుంది. దీని ద్వారా మీరు రెండురకములైన సమాచారం పొందవచ్చు 19.1. National Judicial Data Grid (జిల్లా మరియు తాలూకా న్యాయస్థానాలు)

19.2. National Judicial Data Grid (ఉన్నత న్యాయస్థానాలు).

NJDG ని ఉపయోగించేటప్పుడు రాష్ట్రము, జిల్లా వివరాలు ఎంచుకొని ఏ విధమైన సమాచార శోధననైనా చేయవచ్చు, అంటే పెండింగులో ఉన్న వ్యాజ్యాల వివరాలు, విచారణ పూర్తైన



వ్యాజ్యాల వివరాలు, కేసు రకము ఆధారిత, కేసు స్థితి ఆధారిత మొ. శోధన చేసి  వాటి వివరాలు పొందవచ్చు. మీ చరవాణి పరికరముని వాడి సమగ్ర సమాచార అన్వేషణ గావించవచ్చు.





SUMMARY REPORT OF INDIA AS ON DATE :-- 19/06/2020

| PARTICULARS | CIVIL CASES | CRIMINAL CASES | WRIT PETITION | TOTAL CASES | PERCENTAGE |
|---|---|---|---|---|---|
| Cases Filed In Last Month | 5836 | 19819 | 9476 | 35131 | (0.73%) |
| Cases Disposed In Last Month | 5868 | 17133 | 6766 | 29767 | (0.62%) |
| Cases Disposed In Last Month (more than 10 years old) | 413 | 199 | 360 | 972 | (0.02%) |
| Pre-Registration | | | | | |
| Cases-Under Objection | 65330 | 32200 | 15156 | 112687 | (2.34%) |
| Cases-Pending Registration | 325567 | 118235 | 90289 | 534090 | (11.11%) |
| Pending Cases Age Wise | | | | | |
| Cases Pending (0 to 1 year ) | 441971 | 368963 | 306725 | 1117659 | (23.32%) |
| Cases Pending (1 to 3 years ) | 519871 | 293099 | 313198 | 1126168 | (23.5%) |
| Cases Pending (3 to 5 years ) | 299228 | 171245 | 216274 | 686747 | (14.33%) |
| Cases | | | | | |

## 20. సహాయం సదుపాయం (Help Option):

ఈ-కోర్ట్స్ చరవాణి యాప్ లో ఉన్న వివిధ సదుపాయాలను ఎలా వాడాలో ఇక్కడ వివరించడం జరిగింది, వాడకందారులకి యాప్ వాడటంలో ఎలాంటి సందేహాలు తలెత్తినా వాటిని ఇక్కడ తీర్చుకోవచ్చు. దీనిని ఎంచుకున్నప్పుడు ఈ-కోర్ట్స్ యాప్ లో వివిధ సదుపాయాలని ఎలా వాడాలో వాటికీ సంబంధించిన చిత్రాలతో సహా విడమరచి వివరించడం జరిగినది. ఉదాహరణకి, Help లో "My Cases" సంబంధిత సహాయం పొందదలచుకుంటే దానికి సంబంధించిన స్క్రీన్ షాట్లతో సహా వివరించడం జరుగుతుంది, వీటిని ఉపయోగించి ఈ-కోర్ట్స్ యాప్ లోని వివిధ మెనూలని సులభతరంగా వాడుకోవచ్చు.







***ఈ రోజే ఈ-కోర్ట్స్ చరవాణి యాప్ ని డౌన్ లోడ్ చేసుకోండి!***

***కేసు సంబంధిత సమాచారాన్ని ఎప్పుడైనా ఎక్కడైనా ఉచితంగా పొందండి!!***

# ఇ-కోర్ట్స్ సేవల చరవాణి అనువర్తనం

భారతదేశంలోని ఉన్నత/జిల్లా/తాలూకా న్యాయస్థానాల కోసం

eCourts India

## ఆండ్రాయిడ్ & iOS కోసం డౌన్‌లోడ్ చేసుకోండి

GET IT ON Google Play

Download on the App Store




## ఆండ్రాయిడ్ & iOS కోసం ఇ-కోర్ట్స్ సేవల చరవాణి అనువర్తనం

- మై కేసెస్ ని ఉపయోగించి కేసు స్థితిగతులని, వ్యాజ్య పట్టికని, ఉత్తర్వులని/తీర్పులని ఎక్కడైనా, ఎప్పుడైనా మీ అరచేతిలోనే పొందండి.
- మీ కేసు పూర్తి పూర్వాపరాలని పొందండి.
- మీ కేసు సంబంధిత తీర్పులని/ఉత్తర్వులని చూసుకోండి.
- న్యాయస్థాన సముదాయం యొక్క భౌగోళిక స్థానపటముని పొందండి.
- ప్రత్యేక CNR సంఖ్యలను ఉపయోగించి మీ కేసు వివరములు వెతకండి. (https://services.ecourts.gov.in/)
- QR కోడ్ ని ఉపయోగించి వ్యాజ్య స్థితిగతులని పొందండి. (https://services.ecourts.gov.in)
- కేసు నంబర్/ఫైలింగ్ నంబర్/FIR నంబర్/కక్షిదారుడి పేరు/ న్యాయవాది పేరు /చట్టం/కేసు రకము మొ. ఉపయోగించి కేసు స్థితిగతులని పొందండి.
- రోజువారి వ్యాజ్య జాబితాని (Cause List) పొందండి.
- "My Cases" నందు మీ వ్యాజ్యాలని పొందుపర్చుకోండి మరియు వాటి నవీకరణలు పొందండి.
- "Today's cases" నందు "my cases" ఉపయోగించి మీ వ్యాజ్య సంబంధిత రోజు వారి సూచికలు పొందండి.
- కేలండర్ సౌలభ్యమును పొందండి.

**డౌన్‌లోడ్ చేయండి**

ఇ-కమిటీ,
భారత అత్యున్నత న్యాయస్థానం

ఈ-కోర్ట్స్ అంతర్జాల పుట నుంచి ఆండ్రాయిడ్ & iOS కొరకు డౌన్ లోడ్ చేసుకోండి.
http://services.ecourts.gov.in/